# కడప-అన్నమయ్య

# వార్త

శనివారం 11 జూలై 2026


## లోకమాతకు రాహుకాల అభిషేకం



చౌడేపల్లి జూలై 10 ప్రభాతవార్త

శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే వేద పండితులు అర్చకు లు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ రావించారు అనంతరం రాహుకాల సమయంలో భార్యాభర్తల సమక్షం నందు అమ్మవారికి అభిషేకం జరిగింది మధ్యాహ్నం వరకు భక్తులు వేచి ఉండి మరి దర్శనం చేసుకున్నారు పాత కళ్యాణ కట్ట వద్ద అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు దేవస్థానం వారు ఉచిత అన్న ప్రసాద కేంద్రా న్ని ఏర్పాటు చేశారు ఈ కేంద్రానికి పలమనేరు చెందిన నవీన్ అతని మిత్ర బృందం కూరగాయలను విరాళంగా అందించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## బద్వేలులో హాస్టళ్లను తనిఖీ చేసిన ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి



బద్వేలు, జూలై 10, ప్రభాతవార్త

పట్టణంలోని పలు ప్రభుత్వ హాస్టళ్లను ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి శుక్రవారం తనిఖీ చేశారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న ఆహారం, వసతి, ఇతర మౌలిక సౌకర్యాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్టళ్ల వంటశాలలను పరిశీలించిన ఆమె, ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు తీరుపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు నాణ్యమైన ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివశంకర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గీతా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తేనే ..

# జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యం

**వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా..**

**జెడ్పీ చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన**

**వైఎస్ఆర్ కడప-అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జెడ్పీ సర్వసభ్య సమావేశం**




కడప, జూలై 10 : ప్రభాతవార్త:

ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేస్తేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్య మవుతుందని వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మన్ ఎం. రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, రాజం పేట, ప్రొద్దుటూరు, బద్వేలు ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, డా. సుధా, డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉమ్మడి జిల్లాల జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ, వ్యవసాయం, తాగునీరు, రహదా రులు, వైద్యం, సంక్షేమ రంగాల్లో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడు తున్నామని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముం దస్తు కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, తాగునీటి అవసరాలకు ఆటంకాలు కలగకుండా ప్రత్యామ్నాయ సాగు విధానాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని చాలా మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితి అనుకూలంగా ఉందని, మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా అన్ని రకాల పంటలకు సబ్సిడీపై సూక్ష్మ సేద్య పరికరాలు అందజేస్తూ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం అంది స్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రధా నమంత్రి గ్రామ సడక్ యోజన, ఉపాధి హామీ పథకాల ద్వారా పను లను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను కూడా దశల వారీగా పూర్తి చేసి ప్రజలకు మెరు గైన రవాణా సౌకర్యాలు కల్పి స్తామని చెప్పారు. ప్రజల ఆరోగ్య భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కోవిడ్ నియంత్రణకు అవసరమైన ముందస్తు ఏర్పా ట్లన్నీ వైద్య ఆరోగ్యశాఖ ప్రామాణిక విధానాల ప్రకారం సిద్ధంగా ఉన్నా యని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణతో పాటు వైద్య సిబ్బంది కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచే యాలని పిలుపునిచ్చారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించి సమస్యలు లేని జిల్లాగా వైఎస్ఆర్ కడపను తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను కూడా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాల విజయవంతమైన అమలులో గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రజాప్ర తినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొ న్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తదు పరి సమావేశం నాటికి సాధ్యమైనంత మేర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. జిల్లా యం త్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ వైఎస్ ఆర్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడి పించాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలి చ్చారు.. రాజంపేట పట్టణ నడిబొడ్డున ఉన్న కొన్ని సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని, సబ్‌రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారంతో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగా యని ఆరోపిస్తూ.. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి కోరారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న సెయిల్ సోలార్ పార్కు కోసం రైతుల నుంచి లీజు పద్ధతిలో భూములు తీసుకున్నారని, రైతులకు అన్యాయం జరిగేలా కంపెనీ వ్యవహరిస్తోందని.. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు.. ప్రొద్దు టూరు, వేంపల్లి తదితర మండలాల్లో అనేక అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని, ఉన్న కేంద్రాలకు కూడా ప్రహరీ గోడలు లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ప్రతిపాదనలు పంపినా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని, వెంటనే చర్యలు చేపట్టాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, వేంపల్లి జెడ్పీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజ న్‌కు సంబంధించి రైతులకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కోరారు. జిల్లాలోని ఆయకట్టు ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు ప్రత్యేక సలహాలు, సూచనలు అందించాలని సూచించారు..... మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పరిస్థితులను జిల్లా అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని, వారి జీవనోపాధిని మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని పలువురు ఎమ్మె ల్యేలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథ కం కింద రైతులకు వర్తించే బీమా విషయంలో అధికారులు పారద ర్శకంగా వ్యవహరించాలని, పంట నష్టాల అంచనా ప్రక్రియ కూడా పూర్తిగా పారదర్శకంగా ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి సభాముఖంగా కోరారు. గతంలో ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ మళ్లీ జిల్లాలోనూ కొత్త కేసుల రూపంలో కనిపిస్తున్న నేపథ్యంలో ..మిగతా 2పేజీలో

# కడపలో మరో..

# కరోనా కేసు..

**పాజిటివ్ నిర్ధారణ వ్యక్తినీ పరామర్శించిన కమిషనర్, ఎంహెచ్ఓ.**



కడప కార్పొరేషన్ జూలై 10 ప్రభాతవార్త:

కరోనా కేసులు (కోవిడ్ 19) నమోదు కలకలం రేపుతోంది. కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. కడ ప నగర పరిధిలోని మాసాపేట ప్రాం తంలో కరోనా వైరస్‌కు సంబంధించి పాజిటివ్ కేసు నమోదైన నేపథ్యంలో కడప నగరపాలక సంస్థ కమిషనర్ డా. పి. భవాని ప్రసాద్, ప్రజా వైద్య అధి కారి డాక్టర్ సొదాగిరి రమేష్‌లు శుక్రవారం కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వ్యక్తిని స్వయంగా పరా మర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అలాగే వైద్య శాఖ అధికారులు, సిబ్బందికి బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కరోనా వ్యాప్తిని నివారించేందుకు అవసరమైన అన్ని నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచించారు. కడపలోని మాసాపేటలో కు చెందిన వ్యక్తి అనారోగ్యంతో కడప రిమ్స్‌లో వైద్యం తీసుకుంటున్న సమయంలో అతనితో పాటు ఉన్న తన తనయుడు ఆరిఫ్ అక్కడే ఉన్న ట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అతనికి కరోనా పాజిటివ్ వచ్చింది. ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్లో ఆరిఫ్ ఉన్నాడు. ఈ విషయంపై శుక్రవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వేసభ్య సమావేశంలో ప్రజాప్రతి నిధులు కరోనా వ్యాప్తి పై సభదృష్టికి త్యాగ జాయింట్ కలెక్టర్ నిధి మీనా కరోనా వ్యాప్తి పై జిల్లా అధికారులకు తగు సూచనలు చేస్తున్నామని తెలిపారు.

## హింద్రీనివా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) మెయిన్ కెనాల్ పనులు వేగవంతం చేయాలి

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జులై 10, ప్రభాతవార్త :

శుక్రవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్‌ను కలిసి హింద్రీనివా సుజల స్రవంతి(హెచ్ ఎన్ ఎస్ ఎస్ )మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ పనులను వేగవంతం చేసి ఖాళీ చెరువులు నింపేలా కార్యాచరణ చేపట్టాలని కోరునట్లు ఒక ప్రకట నలో తెలియజేశారు. ఈ మెయిన్ కెనాల్ ద్వారా కేవీ పల్లి, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి, రాయ చోటి, పీలేరు, చిత్తూరు ప్రాంతాలకు తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అలాగే హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా శ్రీనివాసపురం, అడవిపల్లి రిజర్వాయర్లను అనుసంధానం చేసి, మార్గమధ్యంలోని ఖాళీ చెరువులను నింపే విధంగా కార్యాచరణ కొనసాగించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించడంలో ఈ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్‌ఓబీ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్

# నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**పీలేరు పరిరక్షణ సమితి ధర్నా**



పీలేరు జూలై 10 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో ఎంతో కాలంగా నత్తనడకన సాగుతున్న ఆర్ఓబీ నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్ నిరక్ష య్ వైఖరిపై నిరసనగా క్రాస్ రోడ్డు కూడలి శిబిరంలో పీలేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ప్రజలు, స్థానికులు, వ్యాపారులు, ఆటో యూనియన్, వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల, నాయకులు తీవ్ర అసంతృప్తిని, అగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పీలేరులో ఆర్ఓబీ పనుల జాప్యం వల్ల పట్టణంలో నిత్యం తీవ్ర ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీలేరు పరిరక్షణ సమితి సభ్యులు నడిమి కండ్రిగ సుధాకర్ బాబు, తుమ్మల ధరణ్ కుమార్, పేర్కొన్నారు అధికారులు తరచూ పనులను పరిశీలిస్తూ గడువులు ఇస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్ మాత్రం వాటిని బేఖాతరు చేస్తూ పనులను పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్నారని పీలేరు ఉప సర్పంచ్ షామియానా షఫీ అన్నారు. హెచ్చ రికలు చేసినప్పుడు మాత్రమే కాంట్రాక్టర్లు రెండు రోజుల పాటు వేగంగా పను లు చేస్తున్నారని, ఆ తర్వాత మళ్లీ పనులు నిలిచిపోతున్నాయని బీజేపీ ఎస్సీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు నిమ్మనపల్లి పూరషోత్తం, పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ తెలిపారు. ఈ కారణంగా రోడ్డు తవ్వకాలతో నిత్యం వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని, దుమ్ము, ధూళి ,ట్రాఫిక్ సమస్యలతో ఆటో డ్రైవర్లు తమ ప్రాణాలను అరచేతులో పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బోదేషా వలి, పట్టణ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం అన్నారు. వాహనదారులు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులు ప్రతిరోజూ నరకయాతన అనుభవిస్తున్నారని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు సుంకర చక్రీధర్, డి బి ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బద్దే భాను ప్రకాష్, ఏబీవీపీ విద్యార్థి నాయకులు మనోజ్, తెలిపారు స్థానిక వ్యాపారులు సైతం వ్యాపారాలు లేక తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని కావున సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ నిరక్ష య్లంపై కఠిన చర్యలు తీసుకోవాలని సి.అర్.డి.యస్. నిర్వాహకులు కె. గట్టప్ప కోరారు. హెచ్చరికలు చేసినప్పుడు మాత్రమే కాకుండా నిరంతరాయంగా పనులను వేగవంతం చేసి ప్రజలకు ఎదురవుతున్న ఈ సమస్యలకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పీలేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సద్దల శ్రీకాంత్, కొండయ్య, శంకర్, విశ్వనాథ్, రెడ్డయ్య, రాజేంద్ర

## సీఎం పనులు ప్రారంభించిన వారంలోపే...

# రూ.42 కోట్లతోఎన్ హెచ్ 67 నుంచి స్టీల్ ప్లాంట్‌కు 4 వరుసల రహదారి

**ఏపీఐఐసీ టెండర్ ఉత్తర్వులు జారీ**



గత శుక్రవారం సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తున్న సీఎం (ఫైల్‌ఫోటో)

రాజంపేట, జూలై 10 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించిన వారం రోజులలోపే జాతీయ రహదారి నుంచి ప్లాంట్ వరకు 4 వరుసల రహదారి నిర్మించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఏపీఐఐసీ శుక్రవారం టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. గత శుక్రవారం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సున్నపురాళ్లపల్లె వద్ద జెఎస్డబ్ల్యు స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ రహదారి నుంచి పరిశ్రమ వరకు రహదారి నిర్మాణం పనులు చేపడితే రవాణా మెరుగుపరిచి పనులు వేగంగా జరిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధు లు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అప్పటికే ఏపీఐఐసీ అధికారులు 4 వరుసల రహదారి నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేశారు. సీఎం ఆదేశాలతో సుమారు 42 కోట్ల అంచనా వ్యయంతో సున్నపురాళ్లపల్లె వరకు నాలుగు వరుసల రహదారి నిర్మించేందుకు ఏపీఐఐసీ ఎండి టెండర్ నోటిఫికేషన్ జారీచేశారు.

## కన్నుల పండుగగా శ్రీవారి కళ్యాణోత్సవం





కళ్యాణోత్సవంలో పాల్గొన్న అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్ కుటుంబ సభ్యులు, కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

వార్త 4వ పేజీలో

## అనుమతులు లేనిదే ..

# మట్టిని తరలించరాదు

**ఇసుక తరలింపులో యంత్రాలను ఉపయోగిస్తే చర్యలు**

**తహసిల్దార్ తపస్విని**



నిమ్మనపల్లి జూలై 10 ప్రభాతవార్త

అనుమతులు లేకుండా మట్టిని తరలించిన, ఇసుక తరలింపులో జెసిబి వంటి యంత్రాలను ఉపయోగించిన తప్పనిసరిగా చర్యలు తీసుకుం టామని తహసిల్దార్ తపస్విని అన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సిరాజుద్దీన్, ఎస్ఐ రామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ శ్రీహరి రెడ్డిలతో కలిసి మండలంలోని జెసిబి, ట్రాక్టర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి జెసిబి యజమానులు హాజరు కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సహజ వనరులైన మట్టి, ఇసుక, నీరు, కొండలను, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. మండలంలో కొంతమంది చెరువులలోని విలువైన మట్టిని ఇష్టానుసారంగా త్రవ్వి అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ఇసుకను అందుబాటులోకి ..మిగతా 2పేజీలో

## శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి నివాస గృహ పునర్నిర్మాణానికి భూమిపూజ చేసిన మఠాధిపతి



బ్రహ్మంగారిమఠం, జూలై 10, ప్రభాతవార్త:

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చారిత్రక నివాస గృహ పునర్నిర్మాణ పనులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి శుక్రవారం శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, శుభదినమైన శుక్రవారం మఠాధిపతి స్వయంగా నివాస గృహం వద్ద టెంకాయ కొట్టి, వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రార్థించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాస గృహానికి ఆనుకుని ఉన్న పురాతన శ్రీ సీతారామాలయాన్ని దర్శించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి, అర్చకులు బ్రహ్మయ్య కేశవ, కందిమల్లయ్య పుర గ్రామ ప్రజలు , మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి: గంజి మాలాదేవి



**నందలూరు, జూలై 10 ప్రభాతవార్త :**
నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహాత్మ జ్యో తిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈఓ అనంతకృష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయటానికే క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేశాం : డాక్టర్ సేతు




**మదనపల్లె క్రైం, జులై 10. ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించడానికి క్రికెట్ అకా డమీ ఏర్పాటు చేశామని విజ యభారతి విద్యా సంస్థ అధినేత డాక్టర్ సేతు, ప్రిన్సిపాల్ నిశ్చితలు తెలిపారు. శుక్రవారం విజయభారతి క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ అకాడమీని ముఖ్య అతిథులు చేత ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సేతు మాట్లాడుతూ పాఠశాల విద్యా ర్థులకు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల వీరి కోసం మ్యూజిక్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకోవడం జరిగిందని, నేడు క్రికెట్ అకాడమీ ప్రారంభిం చామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, కురువంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి లు మాట్లాడుతూ డాక్టర్ సేతు పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్య ఎంత కీలకమో క్రీడలు అంతే ముఖ్యమని, విద్యార్థులు క్రికెట్ లో రాణించి అండర్ 15 రాష్ట్రానికి ప్రాతిని ధ్యం వహించేలా కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత సద్వినియాగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పులిరెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ అజంతుల్లా ఖాన్, విష్ణు, చంద్ర,తదితరులు హాజరయ్యారు. అనంతరం విద్యా ర్థులకు కోచ్ రవికాంత్, సాయిశేఖర్ రెడ్డి, భాస్కర్‌లను పరిచయం చేశారు.

## వేణుగోపాల స్వామికి పంచలోహ పాద పద్మ పీఠం బహూకరణ



**చౌడేపల్లి, జూలై 10, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామికి దాత పంచలోహ శ్రీ పాద పద్మ పీఠం గరుడ వాహనాన్ని బహుకరించారు చౌడేపల్లికి చెందిన విశ్రాంత పోలీసు కడియాల ప్రభాకర్ స్వామి వారికి రూ 20వేలు విలువ గల పంచలోహ సామాగ్రిని అందించారు శుక్రవారం ఆలయంలో ప్రధానార్చకుడు వశిష్టాచార్యులు గ్రామ పెద్దలు పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ రాజన్న రంగబాబు సమక్షంలో దాతలు అందించారు అనంతరం ఏకాదశిని పురస్కరించుకొని పంచలోహ సామాగ్రిని స్వామివారికి అలంకరించి విశేష పూజారి కార్యక్రమాలు నిర్వహించారు.

## పంచాయతీ ఈవోగా సి. రవీంద్రారెడ్డి



**పీలేరు జూలై 10 ప్రభాతవార్త:**
పీలేరు పంచాయతీ నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సి. రవీంద్రారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో మదనపల్లి మండలం పొన్నెటి పాలెం గ్రామ పంచాయతీలో ఈవోగా విధులు నిర్వహించిన రవీంద్రారెడ్డి ప్రభుత్వ బదిలీల్లో భాగంగా పీలేరుకు వచ్చారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారంతో కృషి చేస్తానన్నారు. పారిశుధ్యం, మంచినీరు, వీధి దీపాలు, రోడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పని చేస్తానని స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తాన న్నారు. ప్రతి ఒక్కరూ నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని రవీంద్రారెడ్డి తెలిపారు.పంచాయతీ సిబ్బంది కొత్త ఈవోకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెంపే గౌడ జయంతికి మలిగి మధుసూదన్ రెడ్డి విరాళం



**తంబళ్లపల్లె జూలై 10 ప్రభాతవార్త :**
మొరుసు కాపు (ఒక్కలిగ)ల ఆది పురుషుడు నాడ ప్రభు కెంపే గౌడ జయంతి ఈ నెల 12న బి కొత్తకోట మండల కేంద్రంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ మలిగి వారిపల్లెకు చెందిన మలిగి మధుసూదన్ రెడ్డి రూ. 70,000 విరాళంగా ప్రకటించారు. మొరుసు కాపుల ఆరాధ్య దైవం కెంపే గౌడ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రతి మొరుసు కాపులు తరలిరావాలని మలిగి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## నిరాశ్రయులను ఆదరించండి

### మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ పిలుపు

**బద్వేలు అర్బన్, జూలై 10, ప్రభాతవార్త**
పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ సందర్శించారు. అక్కడ నివసిస్తున్న నిరాశ్రయ వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి వివరాలు తెలుసుకున్నారు.తన కుమారుడు లక్ష్మీనరసింహ పృథ్వీరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులకు ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిరాశ్రయులు, అనాధలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఆనంద నిలయానికి నాలుగు సిమెంట్ బెంచీలను విరాళంగా అందించిన దాత దద్దం శ్రీనివాసులను కమిషనర్ శాలువాతో సత్కరించి అభినందించారు. దద్దం శ్రీనివాసులు మాట్లాడుతూ అనాధలు, అభాగ్యులు, అవసరార్థులకు తమ వంతు సహాయం ఎప్పటికీ కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఆనంద నిలయం నిర్వాహకులు పిడతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడి మృతి

### చంపేశారంటు కుటుంబీకుల ఆరోపణ



**మదనపల్లె క్రైం, జూలై 10 ప్రభాతవార్త :**
అనారోగ్యంతో వృద్ధుడు మృతిచెందగా, చంపేశారంటూ బాధిత కుటుంబీకులు ఆరోపించారు. మదనపల్లె పట్టణం పీఅండ్ కాలనీకి చెందిన మీసాల వెంకట్రమణ(70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. అనారోగ్యంతో ఉన్న వృద్ధుడు వెంకటరమణ అయినవాళ్లు పట్టించుకోకపోవడంతో పక్కింటికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రవి కుమార్ నాయక్ సపర్యలు చేసి వైద్యం చేయించారు. ఆ సమయం లో వెంకట్రమణ తన ఇంటిని రూ.6లక్షలకు రవికుమార్ కు అమ్మటానికి అంగీకరించి అగ్రిమెంట్ చేసుకున్నాడు. అయితే రిజిస్ట్రేషన్ చేయించడానికి వృద్ధుడు తిరగబడటంతో రవికుమార్ కోర్టు లోక్‌అదాలత్ ద్వారా రాజీ చేసుకుని, అవార్డు పొందాడు. వెంకట్రమణ మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన కుమార్తె శంకరమ్మ, కోడలు లక్ష్మీ, వారి కుటుంబీకులు వచ్చి రవికుమార్ తో గొడవ పెట్టుకున్నారు. ఇంటిని బలవంతంగా రాయించుకుని చంపేశారంటూ ఆరోపించారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ జరగడంతో తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఇరువర్గాలను స్టేషన్ కు పిలిపించి విచారించారు. అనంతరం పెద్దమనుషుల సమక్షంలో రాజీ కుదుర్చుకున్నారు. ఘటనపై ఎలాంటి కేసునమోదు చేయలేదని పోలీసులు చెప్పారు.

## నేటి నుంచి 13 వరకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పర్యటన



**రాయచోటి, జూలై 10, ప్రభాతవార్త:**
రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ నెల 11, 12, 13 తేదీలలో రాయచోటిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల వినతులు, సమస్యలను స్వీకరించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. మంత్రి శుక్రవారం (జూలై 11) ఉదయం 5.00 గంటలకు విజయవాడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి, ఉదయం 11.00 గంటలకు రాయచోటికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 11.00 గంటల నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజలను కలిసి వారి వినతులు, సమస్యలను స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు. కావున ప్రజలందరూ మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చి తమ తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రావచ్చని వారు తెలిపారు.

## ప్రభుత్వ పెన్షనర్ల భవనము నందు మాసవారి ఈసీ సమావేశం




**కడప, జులై 10, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పెన్షనర్ల భవనము నందు మాసవారి ఈసీ సమావేశం ఎన్ రామమూర్తి నాయుడు అధ్యక్షతన సమావేశం శుక్రవారం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ మన ముఖ్యమైన డిమాండ్లను 12వ పిఆర్సి నియమించి వెంటనే (తాత్కాలిక భృతి) ఐ.ఆర్. ప్రకటించాలి, హెల్త్ కార్డును సక్రమముగా అమలు చేయాలి మెడికల్ రీయంబర్స్మెంట్ పరిమితి రెండు లక్షల సీలింగును ఐదు లక్షలకు పెంచాలి 3. ఇప్పుడు బాకీ ఉన్న నాలుగు డి ఆర్ లలో రెండు డియర్ల నైనా వెంటనే విడుదల చేయాలి 4).1.1.2019 నుండి రావలసిన డియర్ బకాయిలు మరియు 11వ పిఆర్సి లో ఇవ్వవలసిన అరియర్స్ను వెంటనే చెల్లించాలి 5) అడిషనల్ కోటమ్మ ఆఫ్ పెన్షన్ను ఏడు శాతం నుండి 10 శాతానికి 12 శాతం నుండి 15 శాతానికి70 మరియు 75 సంవత్సరాల నిండిన వారికి పునరుద్ధరించాలి.ప్రధాన కార్యదర్శి వి.నాగముని రెడ్డి మాట్లాడుతూ అడిషనల్ క్వాంటం ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు ఈ సమావేశంలో మాట్లాడిన వ్యక్తులు వర్కింగ్ ప్రెసిడెంట్ కె చెంచి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏ సుబ్బరాయుడు, ఎం సుబ్బరాయుడు, అపూర్వసుందరి, సుభాన్ ఉమా మహేష్ సంయుక్త కార్యదర్శులు ఎన్ అంజన్నయ్య , పార్వతమ్మ సత్యరాజు, జిల్లా కోశాధికారి నూనె నగేష్,కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రాజు ప్రభాకర్ రాజు రాజేంద్రప్రసాద్ పుల్లయ్య రమణారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించిరి ప్రసంగించిన వారందరూ కూడా ఈనెల 26 లోపల మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు అట్లు లేని పక్షంలో జేఏసీ పిలుపు మేరకు జూలై 26 తర్వాత వారి చేపట్టే దశల వారి ఆందోళన కార్యక్రమంలో పెన్షనర్ల సభ్యులందరూ వీధివిగా పాల్గొంటామని ప్రభుత్వానికి తెలియజేశారు ఈ కార్యక్రమములో కార్యవర్గ సభ్యులు ఇతర సభ్యులు విరివిగా పాల్గొని సమావేశం జయప్రదం చేసినారు.

## ఆహార భద్రతకు భరోసా

### రాష్ట్ర ఆహార సంఘం సభ్యురాలు గంజిమాల దేవి



**కడప, జూలై 10, ప్రభాతవార్త :**
అర్హులైన ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఆహార హక్కుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, రాజీకి తావులేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార సంఘం సభ్యురాలు గంజిమాల దేవి స్పష్టం చేశారు. రెండో రోజు శుక్రవారం నిర్వహించిన విస్తృత క్షేత్ర పర్యటనలో ఆమె సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, అట్లూరు మండలాల్లోని పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యక్రమంలో ముందుగా సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి ప్రజా పంపిణీ దుకాణం, బాకరపేట జడ్పీ ఉన్నత పాఠశాలలను సందర్శించి రేషన్ సరుకుల పంపిణీ, నిల్వలు, రికార్డుల నిర్వహణతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తాగునీరు, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.అనంతరం ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఎంపీపీ ఉర్దూ పాఠశాల, ఎంఎల్ఎస్ నిల్వ కేంద్రంను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పోషకాహారం పంపిణీ, నిల్వ విధానాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కోరారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బద్వేలు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే వైద్యుల నియామకం చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధా సభ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా అనేక గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని, రోడ్లు-భవనాల శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని.. వెంటనే పైప్‌లైన్ల పునరుద్ధరణ పనులు చేపట్టాలని పలువురు జెడ్పీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు.వేంపల్లి-చాగలమర్రి జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు భూసేకరణ పరిహారం ఇంకా అందలేదని, అవార్డులను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సభాముఖంగా కోరారు.ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## ఆటిజం ఉన్న పిల్లలకు ప్రత్యేక థెరపీ ద్వారా ఉపశమనం




**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాత వార్త**
శుక్రవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో మున్సిపల్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆటిజం కేంద్రాన్ని ప్రముఖ వైద్యుడు డాక్టర్ త్యాగరాజ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రోజా విజయ్ మాట్లాడుతూ ఆటిజంతో పాటు చిన్నారుల్లో కనిపించే వివిధ అభివృద్ధి లోపాలకు స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ తదితర ఆధునిక చికిత్సా విధానాలు అందిస్తున్నామని తెలిపారు. సమస్య తీవ్రతను ప్రారంభ దశలోనే గుర్తించి, నిరంతరంగా 6 నుంచి 9 నెలల పాటు చికిత్స అందిస్తే 70 నుంచి 80 శాతం వరకు మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారుల్లో ఆటిజం తీవ్రత ఎంత ఉందో, వారి శారీరక, మానసిక ఎదుగుదల ఏ స్థాయిలో ఉందో ప్రత్యేక పరీక్షల ద్వారా అంచనా వేస్తామని చెప్పారు. ఇటువంటి చిన్నారులు కుటుంబానికి భారం కాకుండా స్వావలంబన దిశగా ఎదిగేలా చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. రాయలసీమలో అనంతపురం తర్వాత ప్రొద్దుటూరు లోనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అనంతపురం కేంద్రంలో ఇప్పటికే అనేక మంది చిన్నారులు చికిత్సతో ప్రయోజనం పొందినట్లు వివరించారు. ప్రొద్దుటూరులోని వైద్యుల సహకారం అభినందనీయమని అన్నారు. డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో ఇలాంటి అభివృద్ధి సంబంధిత సమస్యలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చికిత్సతో పిల్లలు తోటి పిల్లలతో కలిసి ఆడుకునే స్థాయికి చేరుకోవడం కుటుంబాలకు గొప్ప ఊరటనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, నిర్వాహకులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని తరలించరాదు

మొదటి పేజీ తరువాయి

తేవడానికి యంత్రాలను ఉపయోగించకుండా మనుషులతో, ఎడ్ల బండ్లులతో ఉచితంగా ఇసుకను తీసుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మదనపల్లె, నిమ్మనపల్లె ప్రాంతాలకు చెందిన కొంతమంది జెసిబి యంత్రాలను ఉపయోగించి ఇసుకను త్రవ్వి ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తూ ధనార్జన పొందుతున్నారని అన్నారు. చెరువులోని మట్టిని త్రవ్వి తరలించడం వలన నీరు అడుగంటి పోతుందని, భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గుతున్నాయని వివరించారు. మదనపల్లె సరిహద్దు ప్రాంతాలలోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నిమ్మనపల్లె మండలంలో ఉన్న చెరువులలోని మట్టిని యంత్రాలను ఉపయోగించి యదేచ్ఛగా లోడుకొని తరలిస్తూ లాభాలను ఆర్జిస్తున్నారని పేర్కొన్నారు. మట్టిని కానీ, ఇసుకను కానీ తరలించాలంటే ముందుగా సంబంధించిన మైనింగ్ శాఖ నుంచి, నీటిపారుదల శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. సంబంధించిన శాఖ నుంచి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మట్టి, ఇసుక రవాణాకు పాల్పడితే అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్టి, ఇసుక అక్రమ రవాణా పై రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత సంబంధించిన శాఖ అధికారుల పై ఉందన్నారు. అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలను సైతం సీజ్ చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డిటి సిరాజుద్దీన్, ఎస్ఐ రామకృష్ణ ఇరిగేషన్ ఏఈ శ్రీహరి రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## కడపలో ఖితేజస్ వర్క్‌షాప్ 2026 ప్రారంభం




**కడప, జూలై 10, ప్రభాతవార్త :**
ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో శుక్రవారం కడపలోని న్యూ కలెక్టరేట్ కాంప్లెక్స్, సభా భవన్‌లో ఒక్కరోజు "తేజాస్ వర్క్ షాప్ 2026" ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. సబ్ కలెక్టర్ హెచ్. ఎస్. భావన అధ్యక్షతన ఈ వర్క్ షాప్ ను ఆర్టీఐహెచ్, తిరుపతి సీఈఓ విజయ్ మాథుర్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ మరియు డిపిఐఐటీ (దీశిుగి) సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్ ఆఫ్ కామర్స్ ఇండియా ప్రతినిధి రిషి దేవన్ వర్చువల్‌గా హాజరై యువతను నూతన పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించేలా సందేశాన్నిచ్చారు. ఈ వర్క్ షాప్ లో.. స్టార్టప్ ఇండియా ప్రయోజనాలు, రిజిస్ట్రేషన్, ఎక్స్‌పర్ట్ మెంటరింగ్, బిజినెస్ గ్రోత్ వ్యూహాలు, స్టార్టప్ పిచ్చింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.వర్క్‌షాప్‌లో స్టార్టప్ యువత, విద్యార్థులు, నూతన పారిశ్రామికవేత్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్షలాది మందికి ఉపాధి కల్పించిన లూయిస్ డాగురే



**ముద్దనూరు, జూలై 10, ప్రభాతవార్త:**
ఆధునిక ఫోటోగ్రఫీకి ఆద్యుడిగా గుర్తింపు పొందిన కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె లక్షలాది మందికి ఉపాధి మార్గాన్ని చూపిన మహనీయుడని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్, మిక్సింగ్ యూనిట్స్ అండ్ ఆల్బమ్ డిజైనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ అన్నారు.శుక్రవారం లూయిస్ డాగురె వర్ధంతి సందర్భంగా ముద్దనూరులోని స్థానిక జమ్మలమడు గు రోడ్డులోని శివాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మోహన్ రెడ్డి, శివారెడ్డి, ఓబులేసు, ప్రకాష్‌తో పాటు పలువురు ఫొటో గ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## పంచాయతీలలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు



**పెద్దమండెం, జూలై 10, ప్రభాతవార్త**
పెద్దమండెం పంచాయతీలో పారిశుద్ధ పనులను ముమ్మరంగా చేపట్టారు బస్టాండ్ కొడవలిలో పాత చెరువు కట్ట పై ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని జెసిబితో పూర్తిస్థాయిలో తొలగించారు గ్రామంలో కోళ్ల వ్యర్థాలను కట్టపై తీసుకువచ్చి వేయడంతో కుక్కల బెడద తీవ్రతమై ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ప్రమాదకరంగా ఉండడంతో ఈ చర్యలు చేపట్టినట్లు పిడిఓ పంచరత్న తెలిపారు అలాగే బురుజు కురవపల్లి రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు చుట్టూ ముట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని జెసిబి తో ఎంపీడీవో శ్రీధర్ విడిఓ పంచరత్న జెసిపి ద్వారా రోటి కిరువైపులా చెట్లను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు గత కొన్ని నెలలుగా ఈ సమస్యపై అధికారకు తెలియజేయడంతో ఈ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు




**రామసముద్రం, జులై 10, ప్రభాతవార్త:**
మండల ప్రభుత్వ ఆసుపత్రి ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభి యాన్ పథకం కింద గురువారం, శుక్రవారం కలిపి 60 మంది గర్భవ తులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్‌లు ప్రత్యూష, ఉషారాణి తెలిపారు, ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ యోజన పథకం కింద గర్భవతులకు నాణ్యమైన వైద్య పరీక్షలు అలాగే అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు, ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదని దీనిద్వారా గర్భవతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు,ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్ రే లు స్కానింగ్ వంటి వాటిని నిర్వహించి ప్రసవసమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గర్భవతులకు క్లుప్తంగా వివరించారు, పౌష్టిక ఆహారం గుడ్లు, పాలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా ప్రతి రోజు తీసుకోవాలన్నారు,ఈ కార్యక్రమం లో డాక్టర్‌లు ప్రత్యూష, ఉషారాణి, శ్యాం సుందర్ బాబు,పుణ్యవతి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కత్తి మహేష్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**పీలేరు జూలై 10 ప్రభాతవార్త:**
దళిత, బహుజన హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం గళమెత్తిన ప్రముఖ సినీ విమర్శకుడు, నటుడు, దర్శకుడు కత్తి మహేష్ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. స్థానిక జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంద ర్భంగా దళిత సంఘాల ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన కత్తి మహేష్ ఉన్నత విద్యావంతుడిగా, సమాజంపై అవగాహన ఉన్న సామాజిక విశ్లేషకుడిగా తనదైన ముద్ర వేశారని కొనియాడారు. సినిమా విమర్శ రంగంలో సరికొత్త ధోరణిని తీసుకురావడమే కాకుండా, ప్రజా సమస్యలపై మరియు సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటం చేశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో నడిమికండ్రిగ సుధాకర్ బాబు, తుమ్మల ధరణ్ కుమార్, ముల్లంగి చంద్రయ్య, శ్రీరాములు, సద్దల శ్రీకాంత్, అయ్యప్ప, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల పట్ల బాధ్యతతో నడుచుకోవాలి



**వాల్మీకిపురం, జూలై 10 ప్రభాతవార్త :**
ప్రయాణికుల పట్ల డ్రైవర్లు బాధ్యతతో నడుచుకోవాలని స్థానిక సీఐ రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీబస్టాండు సమీపంలో పట్టణంలోని ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వద్ద ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, యూనిఫాం తప్పని సరిగా వేసుకోవాలన్నారు. అలాగే బండి రికార్డులు, ట్యాక్స్ లన్నీ సక్రమంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతి ఆటోకు పోలీసునెంబరు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మంచి ప్రవర్తన, బాధ్యతతో ఉండాలన్నారు. పాతవారైనా, కొత్తవారైనా నిర్దేశించిన ఛార్జీలనే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


**సర్టిఫికెట్ పోయినది**

మిద్దె పవన్ కళ్యాణ్ తండ్రి మిద్దె వెంకట సుబ్బయ్య ఇంటి నెం: 6/250/19/1G రెవెన్యూ కాలనీ ప్రొద్దుటూరు రోడ్,మైదుకూరు టౌన్, మైదుకూరు (మం) వైఎస్ఆర్ కడప (జిల్లా) ఏపీ.,ఇంటి నుండి మైదుకూరు ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్తుండగా మార్గం మధ్యలో నా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది నెం: 1811330984 దొరికిన వారు ఈ సెల్ నెంబర్ కు తెలియజేయగలరు 9553867737.

**CHANGE OF NAME**

I, KATIKA REHANA PARVEEN, W/o. KATIKA MUHAMMAD ISHAQ, resident of D. No.14/9-1, Upstairs, Peddabesta Street, Kadapa City, YSR Kadapa Dist, A.P., My passport (No.K5531852) my husband name is mentioned as MOHAMMED ISHAQ KATIKA (Old Name) instead of KATIKA MUHAMMAD ISHAQ (New Name).

# గుడ్డు సైజు తగ్గింది..మళ్ళీ అలాగే సరఫరా చేస్తే బిల్లులు ఆపండి

సిద్దవటం జులై 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు సరఫరా చేసే గుడ్డు సైజు తగ్గిందని అలాగే సరఫరా చేస్తే బిల్లులు ఆపాలని అధికారులను ఆదేశించినట్లు ఏపీ ఫుడ్ కమీషన్ సభ్యురాలు దేవి గంజిమాల తెలిపారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పులివెందుల, వేంపల్లి, సిద్దవటం, ఒంటిమిట్ట, అట్లూరు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలు, చౌక దుకాణాలు, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించామన్నారు. అక్కడక్కడా చిన్న చిన్న పొరపాట్లను గ్రహించామని మళ్ళీ అలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు హెచ్చరించామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కాంట్రాక్టర్ సరఫరా చేయాలన్నారు. కడప జిల్లాలో గుడ్డు సైజు చాలా తక్కువగా ఉందన్నారు. మళ్ళీ అలాగే సరఫరా చేస్తే బిల్లులు ఆపాలని డిఈఓ ను ఆదేశించామన్నారు. సిద్దవటం మండలంలోని భాకరాపేటలో చౌక దుకాణాన్ని, జిల్లా పరిషత్ పాఠశాల వంటశాల, స్టోర్ గదిని ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చు వెచ్చించి పాఠశాలలు, అంగన్వాడీ ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించేందుకు సన్న బియ్యం అందిస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు బాలింతలకు, గర్భవతులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత లోపం లేకుండా అందించాలన్నారు. చౌక దుకాణాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ అందించాలని, కొన్నిచోట్ల రేషన్ అందడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. రేషన్ షాపు డీలర్లు బాధ్యతగా ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి నిత్యావసర వస్తువులు అందించాలని విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్నం అందిస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ తారక్ నాథ్ రెడ్డి, తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి, గురుకుల, కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్ శాఖల అధికారులు, సిద్దవటం మండల విద్యాశాఖ అధికారిణి నాగ రత్న, హెడ్మాస్టర్ లక్ష్మీ కేసమ్మ, వీఆర్వో హరికృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీవిద్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్‌కు మాతృవియోగం

మైదుకూరు, జులై 10 ప్రభాతవార్త:



మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ మాతృమూర్తి పుట్ట పొలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఆమె మరణవార్తతో నియోజకవర్గ వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పుట్ట పొలమ్మ కష్టపడే తత్వం, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తన పిల్లలను ఉన్నత విలువలతో పెంచారని, ఆమె చూపిన మార్గదర్శకత్వమే పుట్ట సుధాకర్ యాదవ్‌ను ప్రజానాయకుడిగా తీర్చిదిద్దిందని పలువురు పేర్కొన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్‌తో పాటు కుటుంబ సభ్యులకు ఏపీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ దాసరి బాబు (అడ్వకేట్), మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పీ. రవీంద్ర, టీడీపీ నాయకులు కోన సుబ్బారావు, ఆకుల కృష్ణయ్య, కిషోర్ యాదవ్, యాపరాల చిన్న, పాశం మారుతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు శ్రీను, పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండి అమర్, రమణ, శీర్ల నాగమో హన్, కె.గురప్ప శెట్టి, పామిడి నాగేంద్ర యాదవ్, ఎఫ్ఎం ఇస్మాయిల్ (వనిపెంట), బురుగోళ్ల చిన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## రాగి కాయిల్ చోరీ.. రైతుల్లో ఆందోళన

మైదుకూరు, జులై 10, ప్రభాతవార్త:



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగరం జాతీయ రహదారి పక్కన ఉన్న పందిటి రంగమ్మకు చెందిన వ్యవసాయ పొలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను చాకచక్యంగా కిందకు దించి, అందులోని రాగి కాయిల్‌తో పాటు ఇతర విలువైన భాగాలను దొంగిలించి పరారయ్యారు. ఇటీవలి కాలంలో వ్యవసాయ మోటార్ల వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి కాయిల్స్‌ను వరుసగా దొంగిలించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దొంగతనాల కారణంగా సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న దుండగులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులను ఈ బెడద నుంచి కాపాడాలని స్థానిక రైతులు పోలీసు అధికారులను కోరారు.

## గ్రామకంఠం రస్తా సమస్య పరిష్కారం

పెండ్లిమర్రి, జులై 10, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామంలో రహదారి సమస్య ఉండడంతో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ సమస్యను పరిష్కారం చేయాలని పెండ్లిమర్రి ఎస్సై తులసీ నాగప్రసాద్‌ను కోరడంతో శుక్రవారం ఎస్సై రస్తా సమస్య పరిష్కరించి జేసీబీతో చదును చేయించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు కలిసి మెలసి ఉండాలన్నారు. చిన్న చిన్న విషయాలకు ఘర్షణ పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.



## సర్ ప్రక్రియలో ఓటర్లందరూ మ్యాపింగ్ చేసుకోండి

**మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్**



సర్ ప్రక్రియలో పాల్గొన్న దృశ్యం

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లు అందరూ గడువులోపల బిఎల్ఓల దగ్గర మ్యాపింగ్ చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ లు తెలిపారు. శుక్రవారం వారు రూరల్ మండలంలోని పెంచుపాడు గ్రామం, పాశంవారిపల్లెలో జరుగుతున్న సర్ ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని బిఎల్ఏలు, బిఎల్ఓలకు సహకరించి ప్రతి అర్హుడైన ఓటరు పేరు, ఓటరు జాబితాలో నమోదుకావడంతో పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. గడువు నాలుగు రోజులే ఉండడం వల్ల మ్యాపింగ్ చేసుకోని ఓటర్లు అందరూ సర్ ప్రక్రియలో పాల్గొని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ సవరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మేథావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి, దండు శేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఈశ్వర్, కేశవ, బయ్యారెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు బి.కొత్తకోటలో కెంపెగౌడ జయంతి వేడుకలు

**భారీగా తరలిరానున్న మొరుసుకాపు కులస్థులు...**

**జయంతి వేడుకలకు భారీ ఎత్తున సన్నాహాలు**

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :

తంబళ్ళపల్లె నియోజకవర్గానికి చెందిన మొరుసుకాపులు(వక్కలిగర) ఆధ్వర్యంలో 12న ఆదివారం బి.కొత్తకోటలో కెంపెగౌడ్ 517 జయంతి వేడుకలు భారీగా చేయనున్నారు. బి.కొత్తకోటలోని బెంగుళూరు రోడ్డు ఆదమ్ పంక్షన్‌హాలులో జరగనున్న కెంపెగౌడ జయంతి వేడుకలకు నియోజకవర్గం నుంచే కాకుండా కర్నాటక ప్రాంతానికి చెందిన మొరుసుకాపులు భారీగా తరలిరానున్నారు. కెంపెగౌడ జయంతి వేడుకలను పెద్దఎత్తున చేసేందుకు మొరుసుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. మొరుసుకాపులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి జయంతి వేడుకలను భారీ ఎత్తున చేపట్టేందుకు గత 15రోజులుగా సన్నాహాలు చేస్తున్నారు. జిల్లా, రాయలసీమ, రాష్ట్రంలోనే అత్యధికంగా మొరుసుకాపులు ఉండే నియోజకవర్గంగా తంబళ్ళపల్లెకు పేరు ఉంది. ఈ నియోజకవర్గంలో అన్ని కులాల కన్నా మొరుసుకాపులే అధికశాతం ఉన్నారు. కెంపెగౌడ జయంతి వేడుకల్లో మొరుసుకాపుల సత్తా చాటుకోనున్నారు. ఇప్పటికే నియోజకవర్గం నలుమూలల కెంపెగౌడ జయంతి వేడుకలకు సంబంధించి పెద్దఎత్తున ఫ్లెక్సీలు కూడా వేశారు. జయంతి వేడుకలు జరిగే బి.కొత్తకోటలో ఎటు చూసినా కెంపెగౌడ ఉన్న పోస్టర్లు పెద్దఎత్తున వెలిశాయి. నియోజకవర్గంలోనే కాకుండా వివిధ ప్రధాన పట్టణాలతో పాటు బయట నగరాల్లో స్థిరపడి పారిశ్రామిక వేత్తలుగా ఉన్న మొరుసుకాపులు ఈ జయంతి వేడుకలకు రానున్నారు. ఈ వేడుకలకు భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల్‌గౌడ్, ఇతర ముఖ్యులు హాజరు కానున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కెంపెగౌడ జయంతి ఉత్సవాలకు మొరుసుకాపులు విచ్చేసి విజయవంతం చేయాలని ఆసంఘం నాయకులు కోరుతున్నారు. మొరుసుకాపుల ఐక్యతన చాటుకోవాలని పిలుపునిస్తున్నారు. ముఖ్యంగా మొరుసుకాపు కులానికి చెందిన యువకులు ఐక్యంగా ఉంటూ కెంపెగౌడ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆసంఘం పెద్దలు కోరుతున్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు

వేంపల్లె జూలై 10 ప్రభాతవార్త



శ్రీవాసవి మాతకు డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవి మాతకు అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి మాతను దర్శించుకున్నారు. అలాగే ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి, అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో డిప్యూటీ ఎంపిడిఓకు ఘనంగా సత్కరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, సహాయ కార్యదర్శి పెద్ద పుల్లయ్య, ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి దొంతు సతీష్, నిర్వాహకుడు మిట్టా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో లోపించిన నాణ్యత : రాచమల్లు

ప్రొద్దుటూరు జూలై 10 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలు, అవకతవకలు చోటు చేసుకోవడమే కాకుండా పనుల జాప్యంతో ప్రజల కోసం వ్యాపారులకు కోట్లాది నష్టం జరుగుతోందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం రూ.5 కోట్ల వ్యయంతో చేపడుతున్న 580 మీటర్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, అనంతరం మాట్లాడుతూ కాలువల నిర్మాణాన్ని నిబంధనలకు విరుద్ధంగా మలుపులు తిప్పారని, కొంతమంది భవన యజమానుల నుంచి డబ్బులు తీసుకుని నిర్మాణంలో మార్పులు చేశారని విమర్శించారు. సింగిల్ టెండర్ ద్వారా 4.95 శాతం అదనపు కోట్‌తో పనులు దక్కించుకున్నారని, ప్రస్తుతం జరుగుతున్న పనులు నాసిరకంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గతంలో నాసిరకం పనులపై విజిలెన్స్ విచారణ కోరిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ఇప్పుడు ఈ పనులపైనా అదే ప్రమాణాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యాయని, వాటిపై విజిలెన్స్ అధికారులు కూడా సానుకూల నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు పాతకోట బంగారు రెడ్డి, ఖాజామోహిద్దీన్, మాజీ కౌన్సిలర్ సుబ్బారెడ్డి, వైసీపీ ఎస్ఈసి మెంబర్ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు కానపల్లె రమణారెడ్డి, కల్లూరు నాగేంద్ర రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌పై విమర్శలు అర్థరహితం

**బిజెపి నేత గాలి హరిప్రసాద్ ధ్వజం**



వేంపల్లె జూలై 10 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పక్రియపై రాజకీయ పార్టీల విమర్శలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్2026 ప్రక్రియ ద్వారా మరణించిన, దేశం వదిలి వెళ్లిన ఓటర్లు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళినవారు, అలాగే ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి ఓట్లు తొలగించడంతో పాటు అర్హులైన ఓటర్లకు రీ మ్యాపింగ్ చేయాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. దేశ సరిహద్దుల్లోని పశ్చిమ బెంగాల్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అక్రమ వలసదారుల జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. ఇది జనాభా నిష్పత్తిలో మార్పుగా పరిణమిస్తుందని తెలిపారు. 1952 నుంచి 2004 వరకు 13 సార్లు సమగ్ర ప్రత్యేక సర్వేలు జరిగాయన్నారు. అయితే కొన్ని ప్రాంతీయ పార్టీలు సర్ ప్రక్రియను రాజకీయ సమీకరణ అనడం విడ్డూరమన్నారు. వలసల కారణంగా చాలా అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొన్ని కోట్ల నకిలీ ఓట్లు, అక్రమ వలసదారుల ఓట్లు ఉన్నట్లు అంచనా వేశారన్నారు. ముస్లిం ఓటర్లే లక్ష్యమని కొన్ని పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం సరైంది కాదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సర్ ప్రక్రియలో 63 శాతం హిందువుల ఓట్లు తొలిగిస్తే, 34 శాతం ముస్లిం ఓట్లు తొలగించారని చెప్పారు. సర్ ప్రక్రియ లక్ష్యం హిందూ, ముస్లిం, క్రిష్టియన్ కాదని, దేశంలో నికరంగా ఎన్ని అసలైన ఓట్లు ఉన్నాయో చేర్చడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, రవి యాదవ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట సర్వేయర్‌గా మోహన్ కృష్ణ

రాజంపేట, జులై 10 ప్రభాతవార్త



రాజంపేట మండల సర్వేయర్‌గా మోహన్ కృష్ణ ను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటసుబ్బయ్యను పదోన్నతిపై డిఐగా కర్నూలు జిల్లా డోన్ కు బదిలీ చేశారు. వెంకట సుబ్బయ్య స్థానంలో తిరుపతి డిఎస్ఎల్ఆర్లో పనిచేస్తున్న మోహన్ కృష్ణను నియమించారు. ఈ మేరకు మోహన్ కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మోహన్ కృష్ణకు గ్రామ సర్వేయర్లు స్వాగతం పలికారు. సమిష్టి కృషితో భారీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపడతామని ఈ సందర్భంగా మోహన్ కృష్ణ తెలిపారు.

## రైతులు పంటల బీమా దరఖాస్తు చేసుకోవాలి

రాజుపాలెం, జులై 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని రైతులు పంటల భీమా చేసుకోవాలని వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులు పంటలకు బీమా దరఖాస్తు చేసుకోవాలని వరి పంట కైతే ఆగస్టు 15 వరకు, కంది,జొన్న,ఉల్లి,మినుము, పసుపు పంటలకు జూలై 31 వరకు ప్రీమియం చెల్లించవచ్చని ఆయన తెలిపారు. ఎకరాకు వరి పంటకు 85, కంది పంటకు 36, జొన్న మినుము పంటలకు 38, ఉల్లికి 91, పసుపుకు 182 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. అదే వాతావరణ ఆధారిత పంటలైన వేరుశెనగ, చీని,పత్తి,అరటి పంటలకు జూలై 15వ తేదీ వరకు ప్రీమియం చెల్లించుకోవచ్చని వేరుశనగ పంటకు 567,చీని పంటకు 2782, పత్తికి 2023, అరటికి 3061 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని దీని ప్రకారం రైతులు పంటలకు బీమా చేసుకోవాల్సి ఉంటుందని ఆయన కోరారు. రైతుల కోసం ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

## పులివెందులలో నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

**ఓటర్లు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని విజ్ఞప్తి**

పులివెందుల, జూలై 10, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గంలోని ఓటర్ల కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)2026 కార్యక్రమంలో భాగంగా జూలై 11, 12 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. రాజశ్రీ జిల్లా ఓటరు నమోదు అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రం, సచివాలయంలో ఈ శిబిరాలు ఉదయం నుంచి అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడంతో పాటు, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు చేపడుతున్నారు. అలాగే మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చిరునామా మార్చుకున్న వారు, అనర్హులు, నకిలీ నమోదులను గుర్తించి తొలగించే ప్రక్రియ కూడా చేపట్టనున్నారు. ప్రతి సచివాలయంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, అంగన్‌వాడీ సిబ్బంది, మెప్మా సిబ్బంది అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా, 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఈ ప్రత్యేక శిబిరాలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే అందజేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పూర్తిగా నింపి, పేరు, చిరునామా, ఇతర వివరాలు సరిచూసుకుని సమర్పించాలని, ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితాల రూపకల్పనలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :

విద్యుత్ సరఫరాలో రెండవ శనివారం అంతరాయం ఉండనున్నట్లు ఏపిఎస్పి డిసిఎల్ ఈఈ గంగాధర్ ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కెవి సబ్‌స్టేషన్‌లో, 33కెవి, 11కెవి లైన్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మదనపల్లె పట్టణంలోని అన్ని సబ్‌స్టేషన్లు, వేంపల్లి, కోళ్ళబైలు, బొమ్మనచెర్వు, బసినికొండ సబ్‌స్టేషన్‌లలో, రామసముద్రం మండలంలోని అన్ని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు. అదే విధంగా సిటిఎం సబ్‌స్టేషన్‌లో, కొత్తవారిపల్లె-1, 2 గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

## కాపర్ దొంగల హల్చల్

ఖాజీపేట, జులై 10 ప్రభాతవార్త:

ఖాజీపేట మండలంలోని ఆంజనేయ కొట్టాలు పంచాయతీలో కాపర్ దొంగలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. స్థానిక అయ్యప్ప స్వామి గుడి వెనకాల ఉన్నటువంటి ఇరగం రెడ్డి నడిపి రెడ్డి,బొమ్మనారెడ్డి నాగయ్య, జంగిటి నాగేంద్ర ,మామిళ్ళ నాగరాజు, బొమ్మ బత్తిన గుర్రమ్మ ,పొలాల్లో కాపర్ దొంగలు ట్రాన్స్ఫారాలు పగలగొట్టి కాపర్ ఎత్తుకెళ్లారు, మండలంలో ఇలా కాపర్ దొంగతనాలు చేసేవారి వల్ల రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. కాపర్ దొంగలను కనుగొని రైతులకు నష్టం జరగకుండా చూడాలని రైతులు పోలీసులను కోరారు.

## ఎస్పిడిసిఎల్ స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీగా గురుభాస్కర్

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :



ఏపి ఎస్పిడిసిఎల్ స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీగా గురుభాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శుక్రవారం అన్నమయ్య సర్కిల్ స్పోర్ట్స్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎస్‌సి.సోమశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా డిఈ గంగాధర్, ట్రెజరర్‌గా ఎస్ఏఓ బ్రహ్మాచారి, కల్చరల్ సెక్రటరీగా ఆర్ఐ నరసింహారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అదే విధంగా కార్యవర్గసభ్యులుగా ఉమామహేశ్వర్, మహమ్మద్‌షరీఫ్, అబ్దుల్, సురేష్‌లు ఎన్నిక కాగా మహిళా ప్రతినిధులుగా భగవతి, అనితలను ఎన్నుకొన్నారు.

## మిట్ట మల్లేశ్వర స్వామికి విశేష అభిషేకాలు

పులివెందుల, జూలై 10,ప్రభాత వార్త :

పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర దేవస్థానంలో సోమవారం (13వ తేదీ) మార్గశిర మాస శివరాత్రి సందర్భంగా ఆరుద్ర నక్షత్ర యోగంలో స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు శివస్వామి తెలిపారు.మహాశివుని జన్మనక్షత్రంగా భావించే ఆరుద్ర నక్షత్రం సోమవారం రావడం అత్యంత అరుదైన విశేషమని ఆయన పేర్కొన్నారు. గత 250 సంవత్సరాల్లో కేవలం తొమ్మిది సార్లు మాత్రమే ఈ యోగం సంభవించిందని వివరించారు. ఈ పవిత్ర సందర్భంగా సోమవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించను న్నట్లు తెలిపారు.ఈ అరుదైన ఆరుద్ర నక్షత్రంలో శివలింగ దర్శనం, అభిషేకంలో పాల్గొనడం ద్వారా భక్తులకు సకల పాపాలు తొలగి, శివుని అనుగ్రహం లభిస్తుందని ప్రధాన అర్చకుడు శివస్వామి చెప్పారు. కావున ఈ అపూర్వమైన ఆధ్యాత్మిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని విశేష పూజల్లో పాల్గొని శివకృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంలో వైసీపీ నాయకులు

ఖాజీపేట జూలై 10 ప్రభాతవార్త

కడప జిల్లా ఖాజీపేట మండలంలో కె.బుద్దాయపల్లి గ్రామం, నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో ధ్వజస్తంభం మరియు శ్రీ గంగమ్మ తల్లి పోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్న సదర్భంగా ఈ రోజు విగ్రహప్రతిష్ఠ వేడుకల లో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నాయకులు జిల్లా జనరల్ సెక్రటరీ పీవీ రాఘవ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి వైస్సార్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి పాలకొలను లక్ష్మీనారాయణ రెడ్డి, కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మెన్ డి యల్ శ్రీనివాసులరెడ్డి, రైతు విభాగము జిల్లా జనరల్ సెక్రటరీ రెడ్యమ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ డిబి కొండారెడ్డి, యస్సీ విభాగం లక్ష్మయ్య, మాజీ సర్పంచులు మిదుతూరు చంద్ర, తవ్వారు పల్లె అమరేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ చమళ్ళపల్లె బుజ్జి, కూనవారిపల్లె భూమన సుబ్బారెడ్డి మండల నాయకులు, పాల శ్రీనివాసుల రెడ్డి,రావులపల్లి ఓబులరెడ్డి, అచ్చన పల్లె రామకృష్ణ రెడ్డి, వీరికిబుద్దాయపల్లె గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మంచి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.



# క్షేత్రస్థాయిలో టీబీ నిర్ధారణ

దువ్వూరు, జులై 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామ సచివాలయం నందు క్షేత్ర స్థాయిలనే టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు డాక్టర్ హేమలత, సురేష్ బాబులు తెలిపారు. వైద్యశాఖ అందజేసిన హ్యాండ్ హోల్డ్ ఎక్స్ రే తో ఈ క్లీనింగ్ పరీక్షలు నిర్వహించామని ఇందులో 122 మందికి ఎక్స్ రే తీసి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక దశలోనే టీబీ వ్యాధిని గుర్తించి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. శిబిరంలో 102 మందికి ఎక్స్ రే ద్వారా టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్స్ రే పరికరాలు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిమాణం ఉండే ఈ పరికరాలను మారుమూల గ్రామాలకు సులభంగా తీసుకు వెళ్ళవచ్చు అని దీంతో ఎక్స్ రే పరీక్షలు నిర్వహించవచ్చు అన్నారు. అనుమానీత వ్యాధులను గుర్తించే క్షణాల్లోనే ఫలితాలు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, వీరాంజనేయులు, శివ గంగరాజు, రవికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై దృష్టి సారించి సత్వరమే చర్యలు

వేంపల్లె జూలై 10 ప్రభాతవార్త



స్థానిక గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారిణిగా జీ.కవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపడుతామని వెల్లడించారు. దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీపై చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, పంచాయతీ సిబ్బంది శివరామ్, చాను, గౌస్, రాహుల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

రాజంపేట ,జూలై 10 ప్రభాతవార్త

రాజంపేట వీరబల్లి మండలాల లోని 33/11 కేవీ, ఎస్ఆర్‌పాలెం, ఆకేపాడు, కట్టకిందపల్లి, హెచ్ చేర్లో పల్లి, వీరబల్లి, మట్లి, వంగిమల్ల, గడికోట, తాట గుంటపల్లి సబ్ స్టేషన్స్ లలో 33/11 కె.వి ఫీడర్ కు సమీపంలో ఉన్న చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నందువల్ల శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని రాజంపేట ఏడిఇ సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్ స్టేషన్స్, పరిసర గ్రామీన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిలిపి వేయబడుతుందన్నారు. వినియోగదారులు సహకరించ వలసినదిగా కోరారు.

## ఇంచార్జిని చమర్తిని విమర్శించే స్థాయి కొమరకు లేదు

సిద్దవటం జులై 10 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజుని విమర్శించే స్థాయి కొమర కు లేదని సిద్దవటం, ఒంటిమిట్ట టీడీపీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, గజ్జల నరసింహ రెడ్డిలు తెలిపారు. సిద్దవటంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గం అభివృద్ధి కోసం తన సొంత డబ్బులను ఎంతో ఖర్చు చేస్తున్న ఇంచార్జి ను పనుల వద్ద కమిషన్లు తీసుకున్నారని ఆరోపించడం సబబు కాదన్నారు. ఎన్నికలకు ముందు చమర్తితో కలిసి తిరిగి ఆయన వద్ద డబ్బులు తీసుకుని, ఇప్పుడు డబ్బులు ఇవ్వలేదనే అక్కసుతోనే విమర్శించడం తగదన్నారు. టీడీపీ పార్టీ సమావేశాలకు, కార్యక్రమాలకు హాజరవకుండా దురుద్దేశంతో పార్టీ ప్రతిష్టతను దిగజారుస్తున్నారన్నారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన వ్యక్తి సిద్దవటం మండలంలోని మాధవరం1 లో చలపాటి చంద్ర నివాసంలో సమావేశం నిర్వహించి ఇంచార్జిని విమర్శించడం చూస్తే ఆయన కోవర్టు రాజకీయం చేస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం టీడీపీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, ఒంటిమిట్ట టీడీపీ అధ్యక్షులు గజ్జల నరసింహరెడ్డి, గాలివీడు మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు అండ్లూరి నాగమునిరెడ్డి, ఒంటిమిట్ట జెడ్పీటీసీ సభ్యులు ముద్దుకృష్ణా రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి దారపునేని రాజా నాయుడు, సిద్దవటం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పార్ల సంజీవరాయుడు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి నరసింహా రెడ్డి, సిద్దవటం మాజీ సర్పంచ్ ఓబులయ్య, ఒంటిమిట్ట ఎంపీటీసీ సుంకేసుల బాషా, కాంట్రాక్టర్ రమణ, కృష్ణారెడ్డి రామూర్తిరెడ్డి, చంద్రమోళి నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రతినిధి రాంప్రసాద్ భవనాసి మునయ్య సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేంపల్లె, చాగలమర్రి రహదారికి మోక్షం లేదా?

వేంపల్లె జూలై 10 ప్రభాతవార్త



వేంపల్లె చాగలమర్రి రహదారి విస్తరణ పనులకు ఇప్పట్లో మోక్షం లేదా? అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వేంపల్లె, వీరపు నాయునిపల్లి, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, కొర్రపాడు, రాజుపాళెం, చాగలమర్రి జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం 2023, 24 ఆర్థిక ఏడాదిలో మంజూరు చేసిందన్నారు. రూ.1321 కోట్ల అంచనాతో 78.95 కి.మీ. రహదారి పొడవుకు టెండర్లు పిలిచారని, ఎన్ఎస్పిఆర్ సంస్థకు టెండర్ దక్కిందన్నారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం భూసేకరణ పూర్తి చేయని కారణంగా మూడేళ్లైనా పనులు ప్రారంభం కాలేదన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి భూసేకరణ పూర్తి చేయాలని, రహదారి పనులు ప్రారంభం చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

## అధికారులు చొరవ చూపాలి

టిడిపి అసెంబ్లీ ఇన్ఛార్జ్ జగన్మోహన్ రాజు



బాధిత మహిళ సమస్యలు వింటున్న జగన్మోహన్ రాజు

రాజంపేట, జూలై 10 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కృషి చేయాలని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎక్కడికి అక్కడ పరిష్కారానికి చొరవ చూపితే బాగుంటుందన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. పలువురు మహిళలు చాలా కాలం నుంచి తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఏకరువు పెట్టారు. కొందరు రైతులు భూ సమస్యలు పరిష్కరించేందుకు వినతిపత్రం అందజేశారు. వినతులు స్వీకరించిన చమర్తి జగన్ మోహన్ రాజు అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. బాధితులు ఫిర్యాదుతో పాటు అవసరాలను పత్రాలు అధికారులకు వెంటనే సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బనరసయ్య నాయుడు వీరబల్లె పార్టీ అధ్యక్షుడు బానుగోపాల్ రాజు, సుబ్రహ్మణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నరసింహస్వామి వార్షికోత్సవ వేడుకలు

మదనపల్లె, జూలై 10 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారి నగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు శుక్రవారం స్వామివారి 12వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలో ఉదయం 6గంటలకు స్వామివారికి విశేషమైనటువంటి ద్రవ్యాలతో అభిషేకం, అలంకరణ జరిపారు. 7గంటలకు గణపతి పూజ నిర్వహించారు. 9గంటలకు లక్ష్మీనారాయణ హోమం, సుదర్శనహోమం, దుర్గాహోమం తదితర విశేషమైనటువంటి హోమాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామ ఆధ్వర్యంలో శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

### 12 లోపు బీఎల్‌వోలకు

## ఎన్యుమరేషన్ ఫారంలు ఇవ్వాలి



ఎఫ్ఐఆర్ కార్యక్రమంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం

పీలేరు జూలై 10 ప్రభాతవార్త:

ఓటర్లందరూ తమకు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారంలను ఈ నెల 12 లోపు తిరిగి బీఎల్ వోలకు అందజేయాలని ఆర్డీవో నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, కోటపల్లె జెడ్పీ. ఉన్నత పాఠశాల, బోదేషావలి దర్గా తదితర ప్రాంతాలలో హెల్ప్ డెస్క్ తనిఖీ చేశారు. శనివారం, ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో 2,36,532 మంది ఓటర్లు ఉండగా 2,36.122 మందికి ఎన్యుమరేషన్ ఫారంలు పంపిణీ చేసి 99.83 శాతం నమోదైనటులు తెలిపారు. ఇప్పటివరకు 1.74.069 ఫారంలు తిరిగి స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేసి 76.19 శాతం సాధించినట్లు తెలిపారు. ఈ నెల 14లోపు వందశాతం పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివకుమార్, ఏఎన్వో రెడ్డెప్పనాయుడు. బీఎల్ వోలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వారి కల్యాణోత్సవం

బద్వేల్ అర్బన్ జూలై 10 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీవారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని ఆలయ ఆలయ ధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు త్రివిక్రమ్ సింగ్, సెక్రెటరీ అంకయ్య తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయ ఆవరణలో చలువ పందిళ్ల నీడన, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు సుదర్శన సోమశేఖర్ స్వామి అర్చక బృందంచే శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణతో శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ వారిని గరుడవాహనంపై కొలువుతీర్చి గజమాలలతో అలంకరించి మంగళవాయిద్యాలతో బద్వేల్ పట్టణ పురవీధుల్లో విహరింపజేశారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారికి టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులను శ్రీవారు కటాక్షించారు. స్వామి వారి గ్రామోత్సవం వెంబడి శ్రీకృష్ణ కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందం పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచాయి, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు, దాతలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

### నవచేతన యాప్ రద్దు చేయాలని నినాదాలు

మదనపల్లె, జూలై 10 ప్రభాతవార్త :

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, నవచేతన యాప్ రద్దు చేయాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులమ్మ అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా ఇన్‌చార్జ్ భాగ్యలక్ష్మి, కోశాధికారి గౌరి, ఉపాధ్యక్షులు మధురవాణి, గంగాలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెప్పి 11ఏళ్ళు గడుస్తున్నా ఒక్కరుపాయి పెంచలేదన్నారు. రాష్ట్రంలో వేతనం పెంచి ఏడేళ్లు అవుతుందన్నారు. ఈ కాలంలో నిత్యవసర సరుకుల ధరలు, ఇంటి అద్దెలు, గ్యాస్, కరెంటు బిల్లుల వందలరెట్లు పెంచారని విమర్శించారు. చాలీచాలనీ వేతనంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నవచేతన యాప్ రద్దు చేసి పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. గుడ్లు సకాలంలో ఏర్పాటు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ పేరుతో గర్భిణీలను, బాలింతలను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.



కలెక్టరేట్ ముట్టడిలో అంగన్‌వాడీ కార్యకర్తలు

సిఐటియు జిల్లా అధ్యక్షులు హరిశర్మ, కార్యదర్శి రామాంజులు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

ఒంటిమిట్ట జూలై 10 ప్రభాతవార్త





ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరం ప్రాథమిక పాఠశాల, ఒంటిమిట్ట ఉర్దూ పాఠశాలను శుక్రవారం ఫుడ్ కమిషనర్ నెంబర్ గంజి మాల .దేవి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఆ పాఠశాలలోని పరిసరాలు పరిశీలించారు. అనంతరం ఆమె మధ్యాహ్నం భోజన పథకం సిబ్బందితో మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణగా ఉంటూ ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు చక్కని భోజనం అందించాల్సిన బాధ్యత ఉందని ఆ బాధ్యతలను విస్మరిస్తే శాఖపరంగా తగిన చర్యలు తప్పవన్నారు. వంట గదుల పరిసరాల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వంట సిబ్బంది ప్రతిరోజూ విద్యార్థులకు భోజనం అందించే వస్తువుల పరిమాణాన్ని కచ్చితంగా సరి చూసి అందు నిమిత్తం సలహాలు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం పథకం గురించి ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట నాణ్యతలో రుచికరంలో ఏవైనా లోపాలు ఉంటే తమకు తెలపాలన్నారు. ప్రభుత్వము పాఠశాలలకు అందించే వంటకాల వస్తువుల స్టాకులు పరిశీలించారు. క్రమంగా మెనూ అందుతూ ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈరోజు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల రుచిని పరిశీలించారు. అనంతరం ఆమె శ్రీ కోదండరామ స్వామి దర్శనం నిమిత్తం కోదండ రామాలయానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఆమెకు లాంఛనంగా స్వాగతం పలికి ఆలయ ప్రదక్షణ గా విస్తూ అంతరాలయంలోకి తీసుకెళ్లారు. ఆమె గోత్ర నామాలతో శ్రీ సీతారామ లక్ష్మణ స్వామికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ మధ్య మంటపంలో వేద పఠనంతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయంలోని అద్భుతమైన చోళుల కాలం నాటి శిల్పకళా సౌందర్యాన్ని వీక్షించి తమ్మయత్వం పొందారు. కోదండరామస్వామి ముగ్ధ స్వరూపాన్ని కనులారా తిలకించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మయ్య, ఒంటిమిట్ట ఆర్ఐ భాస్కర్‌రెడ్డి తదితర అధికారులు అనధికారులు ఉన్నారు.

## నియోజకవర్గంలో సర్ ప్రక్రియ 78.68 పూర్తి

బద్వేలు, జూలై 10, ప్రభాతవార్త

బద్వేలు నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ 78.68 శాతం పూర్తయినట్లు ఆర్డీవో ఎ.చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని కలసపాడు, కాశీనాయన, పోరుమామిళ్ల, బి.కోడూరు, బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాల్లో మొత్తం 2,22,043 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 1,74,704 మంది ఓటర్ల నమోదు పూర్తయిందని చెప్పారు. ఇంకా 41,058 మంది ఓటర్లు నమోదు కావాల్సి ఉందన్నారు. సర్ ప్రక్రియలో బీఎల్ఓలతో కలిపి 1500 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని తెలిపారు. గుర్తించిన 6,281 మందిలో చనిపోయిన వారు, డబల్ ఎంట్రీలు, షిఫ్టింగ్ అయిన వారు ఉన్నారని వివరించారు.

### రాజకీయ పార్టీల సహకారం లేదు

రానున్న ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా కీలకమని, అయినా ఏ రాజకీయ పార్టీ కూడా సర్ ప్రక్రియలో సహకారం అందించడం లేదని ఆర్డీవో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఓటు హక్కు కోల్పోకుండా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సర్ ప్రక్రియకు సంబంధించి ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సందేహాలు ఉంటే 6301432849 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, గోపవరం తహసిల్దార్లు తిరుమలబాబు, జీవన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి : సీఐ

పెండ్లిమర్రి, జులై 10, ప్రభాతవార్త:

మండలంలోని విష్ణు విద్యామందిర్ హైస్కూలులో శుక్రవారం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చల్లని దొర మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మాట వినాలన్నారు. విద్యార్థులు గొడవలకు పాల్పడితే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల మంచి ప్రవర్తనతో నడవాలన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటలైజేషన్ పూర్తి చెయ్యండి

రాయచోటి జులై 10 ప్రభుత్వార్త

ఎనుమెరేషన్ ఫారాలను పూర్తి చేసి డిజిటలైజేషన్ పూర్తి చేయండని అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ కమిషనర్ పి రమణారెడ్డి బిఎల్ఓ లను ఆదేశించారు. ఆయన శుక్రవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని పిఎస్ నెంబర్ 115 ను సందర్శించి ఆయన సంబంధిత సిబ్బంది, ప్రజలతో మమేకమై సర్ ప్రక్రియను అనుకున్న లక్ష్యానికి పూర్తి చేయుటకు ప్రజలు సహకరించాలని ఆ యన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, ప్రజలు పాల్గొన్నారు.



## జడ్పీ సమావేశంలో సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జూలై 10 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక ప్రజా సమస్యలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సభలో ప్రస్తావించారు. శుక్రవారం కడప జిల్లా పరిషత్ సమావేశంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రొద్దుటూరులో నిర్మాణంలో ఉన్న 300 పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్‌ను తొలగించి అగ్రిమెంట్ రద్దు చేయాలని కోరగా, ఈ అంశంపై జడ్పీ సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదలు, విపత్తుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు పంటల బీమా పథకంపై పూర్తి అవగాహన కల్పించి, గ్రామస్థాయిలో బీమా వివరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎన్‌హెచ్440 ప్రొద్దుటూరు–వేంపల్లి రహదారి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రొద్దుటూరు-ధర్మల్ హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులకు అవసరమైన భూసేకరణ, అటవీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. అలాగే ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఆధునిక సౌకర్యాలతో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు.




## కులాన్ని అడ్డుపెట్టుకుని విమర్శలు చేయడం తగదు

పులివెందుల, జూలై 10, ప్రభాతవార్త :

కులాన్ని అడ్డుపెట్టుకుని విమర్శలు చేయడం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కి తగదు అని మాదిగల మనోభావాలను దెబ్బతీసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు క్షమాపణ చెప్పాలి అని అవినీతి ఆరోపణలకు ఆధారాలతో సమాధానం చెప్పాలని వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల భాస్కర్, పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప డిమాండ్ చేశారు. పులివెందులలోని స్థానిక జగన్ క్యాంపు కార్యలయం నందు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన అవినీతి ఆరోపణలకు ఆధారాలతో సమాధానం ఇవ్వాల్సింది పోయి కులాన్ని ప్రస్తావించడం సమంజసం కాదన్నారు. ఒక వ్యక్తిపై వచ్చిన ఆరోపణలను వ్యక్తిగతంగా లేదా చట్టపరంగా ఎదుర్కోవాల్సిందే తప్ప, మొత్తం మాదిగ సమాజాన్ని వివాదంలోకి లాగడం సరైన విధానం కాదన్నారు. దేవాలయాల్లో జంతు బలుల అంశాన్ని కులాలతో ముడిపెట్టి మాట్లాడడం ద్వారా మాదిగల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. తాము మాదిగలమని చెప్పుకుంటూ రాజకీయాలు చేసే ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, రాష్ట్రంలో ఎస్సీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, వివక్ష ఘటనలపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో మాదిగలను గ్రామం నుంచి వెలివేసిన ఘటన, ఎంఆర్పీఎస్ నాయకుడు కుమారుడు క్రాంతికుమార్ మరణం వంటి అంశాలపై కూడా ఆయన స్పందించలేదని విమర్శించారు. నిజంగా మాదిగల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే అలాంటి ఘటనలపై పోరాడాల్సిందని సూచించారు. అవినీతి ఆరోపణలు ఎదురైనప్పుడు కులాన్ని అడ్డుపెట్టుకోవడం సరైన రాజకీయ విధానం కాదని, ఆరోపణలు అసత్యమైతే వాటిని ఆధారాలతో ఖండించాలన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎక్కడా కులాన్ని ప్రస్తావించలేదని, అయినప్పటికీ ఎమ్మెల్యే స్వయంగా దీనిని కుల వివాదంగా మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఎస్సీ వర్గాలకు చేసిన మేలేమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అలాగే మాదిగ సమాజానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎన్నికల హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని, 50 ఏళ్ల దాటిన ఎస్సీ, ఎస్టీలకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీలపై నమోదవుతున్న అక్రమ కేసులు, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలపై అధికార పార్టీని నిలదీయాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు సూచించారు. ఈ మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు చిన్నప్ప, కోళ్ల భాస్కర్

## వైద్య నిర్ధారణ సౌకర్యాలతో డయాగ్నస్టిక్స్ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్ జూలై 10 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శుక్రవారం పట్టణంలోని గాంధీ రోడ్డులో సుందరాచార్యుల వీధి సమీపంలో ఏర్పాటు చేసిన బిఆర్ఆర్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అత్యాధునిక వైద్య నిర్ధారణ సౌకర్యాలతో డయాగ్నోస్టిక్స్ కేంద్రం ప్రారంభం కావడం శుభపరిణామమన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రులను ఆశ్రయించే పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో పరీక్షలు నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. వైద్య సేవలను కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా మానవత్వంతో అందిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. డయాగ్నోస్టిక్స్ సెంటర్ యజమాని బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేతో పాటు అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సూచన మేరకు పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య పరీక్షలు అందిస్తామని చెప్పారు. ప్రొద్దుటూరులోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక వైద్య నిర్ధారణ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేంద్ర వైద్యురాలు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ జూలై నెలాఖరు నాటికి డెక్సా, మామో వంటి అత్యాధునిక వైద్య నిర్ధారణ పరికరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రోగులు కేంద్రానికి వచ్చినప్పటి నుంచి పరీక్షలు పూర్తయ్యే వరకు ఆలస్యం లేకుండా ఖచ్చితమైన నివేదికలను అందించేలా సేవలు అందిస్తామని చెప్పారు. అవసరమైతే వైద్యుల వద్దకు రోగులను పంపించేందుకు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలి శ్రీనివాసులరెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు స్వరూప్ కుమార్ రెడ్డి, నాగార్జున, నిర్వాహకులు బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి, శ్వేతా రెడ్డి, వీర కల్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 14 లోగా సర్‌ను పూర్తి చేయాలి

దువ్వూరు, జూలై 10, ప్రభాతవార్త:



ఈనెల 14వ తేదీ లోపల సర్ కు సంబంధించిన ఓటర్ల జాబితాను పూర్తిచేయాలని డిప్యూటీ కలెక్టర్, మైదుకూరు నియోజకవర్గం ఈఆర్ఓ జాన్ ఇర్విన్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సర్ ఓటర్ల జాబితా పై జరుగుతున్న సర్వేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బిఎల్ఓ లతో, సిబ్బందిచే మాట్లాడుతూ దువ్వూరు మండలంలో ఇంతవరకు 81 శాతం పూర్తి అయిందని, అలాగే మండల కేంద్రమైన దువ్వూరులో ఓటర్ల జాబితా తక్కువ శాతం ఉందని, కేవలం 72 శాతం ఉందని అందువల్ల దీనిని వేగవంతం చేయాలన్నారు. ప్రతి బిఎల్ఓ ప్రతి ఇంటికి తిరిగి ఎన్నికల సంఘం ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే సర్ ఓటర్ల జాబితాకు అంగన్వాడి సిబ్బందిని, ఉపాధి హామీ సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. 14వ తేదీ లోగా 100% ఓటర్ల జాబితాను పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో తహసిల్దారు సునీత, ఎంపీడీవో సుబ్బారెడ్డి, మైదుకూరు తాసిల్దార్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దోమల పట్ల అప్రమత్తంగా ఉండండి



సిద్ధవటం జూలై 10 ప్రభాతవార్త

దోమలు కుట్టకుండా గృహ, పరిసర ప్రాంతాలు శుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని వైద్య సిబ్బంది కాలనీ గృహ నివాసులకు అవగాహన కల్పించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఎగువపేట గ్రామంలో శుక్రవారం పి కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి తగు సూచనలు అందించామన్నారు రాబోయే వర్షాకాలంలో గృహాల చుట్టూ వర్షపు నీరు నిల్వ లేకుండా ఉంచాలని దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ కొరకై ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని రాత్రి వేళలో దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెర తప్పనిసరిగా వాడాలని గృహాల్లో ఉన్న తొట్లలో పాత నీరు తొలగించి కొత్తనీరు నింపాలని, ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బోండాలు, పాత టైర్లలో నీరు నిలువ లేకుండా చూడాలని నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రత పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు శారదా దేవి, మోలాలి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య సామాజిక ఆరోగ్య కార్యకర్త లోకేశ్వరి ఆశా వర్కర్ పద్మజ పాల్గొన్నారు.

## పీలేరులో జాతీయ లోక్ అదాలత్

పీలేరు జూలై 10 ప్రభాతవార్త:

పీలేరు కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేసినట్లు పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి ఎ.మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్, వివాహ, మోటార్ వాహన ప్రమాద సంబంధ కేసులతోపాటు వివిధ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసులు కూడా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం శనివారం జరిగే లోక్ అదాలత్ లో మూడు బెంచీలు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఆ బెంచ్ లకు తనతోపాటు సీనియర్ సివిల్ జడ్జి పెద్ద ఖాసీం, జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

